


# నవభూమి నల్లగొండ

అనుబంధం

30 సెప్టెంబర్,2024 సోమవారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


## సత్వర న్యాయమే లోక్ అదాలత్‌ల

# ధ్యేయం



**నల్గొండ –నవభూమి:** కేసుల సత్వర పరిష్కారమే ధ్యేయంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పని చేస్తున్నదని ఆ సంస్థ ఛైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.నాగరాజు తెలిపారు.జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లాలో నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్‌ను శనివారం ప్రారంభించారు. జిల్లా కోర్టు ప్రాంగణంలోని న్యాయ సేవా సదన్ భవనంలో ఆయన కక్షిదారులను ఉద్దేశించి మాట్లాడారు. కక్షిదారులకు సత్వర న్యాయ సహాయం అందించేందుకు త్వరితగతిన కేసులను పరిష్కరించేందుకు లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు న్యాయమూర్తి చెప్పారు. జిల్లా వ్యాప్తంగా జరిగిన మెగా లోక్ అదాలత్‌లో క్రిమినల్ కేసులు 4,530, సివిల్ కేసులు 71, మోటారు వాహన ప్రమాద బీమా కేసులు 120, బ్యాంకు కేసులు 24, సైబర్ నేరాల కేసులు 38, ట్రాన్స్‌కో కేసులు 318, ట్రాఫిక్ చలాన్ కేసులు, ఇతర కేసులు 16,830 పరిష్కారం అయ్యాయి. మోటారు వాహన ప్రమాద బీమా కేసులలో నష్ట పరిహారంగా రూ.20.26 లక్షలు చెల్లించేందుకు బీమా కంపెనీలు రాజీ కుదుర్చుకున్నాయి. న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి బండి దీప్తి, న్యాయమూర్తులు సంపూర్ణ అనంద్, రోజా రమణి, కవిత, దుర్గాప్రసాద్, తేజోకార్తిక్, శిరీష, సౌందర్య, బార్ అధ్యక్ష కార్యదర్శులు వెంకటరెడ్డి, లింగయ్య, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.పంచాయతీ ఓటరు తుది జాబితా విడుదల నల్గొండ కలెక్టరేట్, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీ ఓటరు తుది జాబితాను జిల్లా పంచాయతీ అధికార యంత్రాంగం శనివారం విడుదల చేసింది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కొన్ని రోజులుగా పంచాయతీల్లో వార్డుల వారీగా కార్యదర్శుల ఆధ్వర్యంలో జాబితాను రూపొందించారు. తొలుత ఈ నెల 13న ఓటరు ముసాయిదా జాబితాను ప్రకటించారు. ఆ తర్వాత ఈ నెల 18 వరకు అభ్యంతరాలు స్వీకరించి 26వ తేదీ వరకు అభ్యంతరాలను పరిష్కరించి తుది జాబితాను విడుదల చేశారు. జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన పంచాయతీలతో మొత్తం 868 పంచాయతీల్లో 7,482 వార్డులు ఉండగా ఇందులో 856 పంచాయతీల్లోని 7,392 వార్డులకు సంబంధించిన జాబితాలను అధికారులు వెలువరించారు. మిగతా 12 పంచాయతీల్లోని 90 వార్డుల్లో మార్పులు చేయాల్సి కారణంగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జాబితాను నిలిపివేశారు. 856 గ్రామ పంచాయతీలతో పాటు ఎంపీడీవో, తహసీల్దార్, ఆర్డీవో, డీపీవో కార్యాలయాలతో పాటు కలెక్టరేట్‌లో ఓటరు తుది జాబితాలను ప్రదర్శించారు. జిల్లాలో 10,42,545 మంది గ్రామీణ ఓటర్లు ఉన్నారు. వీరిలో 5,16,713 మంది పురుషులు కాగా 5,25,780 మంది మహిళలున్నారు. 52 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు. జిల్లాలో పురుషుల కంటే మహిళా ఓటర్లు అధికంగా తొమ్మిది వేల మంది ఉన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన పంచాయతీలకు సంబంధించి వార్డుల పునర్విభజన జరిగినందున త్వరలో ఆయా వార్డుల్లోను ఓటరు జాబితాను ప్రకటించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంచాయతీ అధికారులు ప్రతిపాదనలు పంపించారు. పంచాయతీ ఎన్నికల ప్రకటన జారీ అయ్యే వరకు ఓటరు జాబితాలో చేర్పులు, మార్పులకు అభ్యంతరాలను స్వీకరించి పొందుపర్చడం జరుగుతుందని పంచాయతీ అధికారులు వివరించారు.



## ఘనంగా పుండరీక భక్త సమాజం ప్రథమ వార్షికోత్సవం



## ప్రాణం పెట్టి.. పాఠం చెప్పేటోళ్లకు

# వందనం: డా.అందెశ్రీ



**చౌటుప్పల్–నవభూమి:** చౌటుప్పల్‌లో డా.సుజాతశేఖర్ పదవీ విరమణ సన్మాన సభలో జ్యోతి వెలిగిస్తున్న లోక కవి అందెశ్రీ, పద్మశ్రీ పురస్కార గ్రహీత డా.కూరెళ్ల విఠలాచార్య, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి, ఎస్సీఈఆర్టీ విశ్రాంత డైరెక్టర్ డా.కలపాల ఆనందకిశోర్ తదితరులు నెలవారీ జీతాల కోసం కాకుండా, బడుగు జీవుల భవిష్యత్తు కోసం ప్రాణం పెట్టి పాఠం చెప్పే ఉపాధ్యాయులందరికీ దండం పెడతానని లోక కవి డా.అందెశ్రీ అన్నారు. విశిష్ఠ మహిళ, కీర్తి రత్న, ఉత్తమ పాఠ్య పుస్తక రచయిత డా.బండారు సుజాత శేఖర్ ఉద్యోగ విరమణ ఆత్మీయ అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా శనివారం హాజరై మాట్లాడారు. అక్షరాన్ని ఎవరు మడి కట్టుకుంటారో, తలపై ఇరుముడి కట్టుకుంటారో వాళ్లకు శరణాగతి చెప్తానన్నారు. ప్రభుత్వ బడుల్లోకి వచ్చేది పిల్లలు కాదని, దేశ భవిష్యత్తుకు పునాదిరాళ్లని తెలిపారు.పద్మశ్రీ పురస్కార గ్రహీత డా.కూరెళ్ల విఠలాచార్య సరస్వతి మాత చిత్రపటానికి పుష్పార్చన చేసి జ్యోతిని వెలిగించారు. ఉపాధ్యాయులు విద్యాభివృద్ధికి, ఉద్యోగ విరమణ అనంతరం సమాజానికి సేవ చేసి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో, రచయిత్రిగా బహుముఖ సేవలందించిన సుజాత అభినందనీయురాలని మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్ స్కూల్ కాంప్లెక్స్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు కర్నె శివకుమార్ అధ్యక్షత వహించారు. ఎస్సీఈఆర్టీ విశ్రాంత డైరెక్టర్ డా.కలపాల ఆనందకిశోర్, రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు, 'ఐపోస్' రాష్ట్ర కన్వీనర్ కేవీఎల్, ప్రభాకర్, దేవేందర్, అయోధ్య, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటయ్య, సత్తయ్య, మాధవరెడ్డి పాల్గొన్నారు.



## ఎఐఎఫ్బి జాతీయ ప్రధాన కార్యదర్శిని సన్మానించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జి పరంగి

# చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

### జిల్లా ఉప ఆరోగ్యశాఖ వైద్యాధికారి శిల్ప



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి. సెప్టెంబర్ 29** ప్రతి మనిషి గుండె పదిలంగా ఉండడం ద్వారానే ఆరోగ్యంగా ఉంటాడని జిల్లా ఆరోగ్య ఉప వైద్యాధికారి శిల్ప తెలిపారు.పురపాలక కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం వరల్డ్ హార్ట్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరై ఆరోగ్య కార్యకర్తలు, స్థానిక ప్రజలకు గుండెకు సంబంధించిన వ్యాధులు రాకుండా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి ఆధునిక వత్తిడితో కూడుకున్న ప్రపంచంలో గుండె ఆరోగ్యం గా ఉండాలంటే ప్రతి ఒక్కరు ప్రతినిత్యం వ్యాయామం ,యోగ, ధ్యానం చేయడంతో పాటు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని ఆమె తెలిపారు. ముఖ్యంగా ధూమపానం ,మద్యపానం తో పూర్తిగా వదిలేయాలని , మాంసాహారాన్ని తక్కువ తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి శ్రీవాణి, సూపర్వైజర్లు అరుంధతి ,శ్రీదేవి, శ్రీనివాస్ ,ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీల్లో మహాత్మ జ్యోతిరావు పూలే గరుకుల విద్యార్థులు ప్రతిభ

### విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయుల బృందం

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి. సెప్టెంబర్ 29** మండలంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల విద్యార్థులు స్కూల్ గేమ్ ఫెడరేషన్ పోటీలలో తమ ప్రతిభ చాటారు . ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కే వెంకట్రావు మాట్లాడుతూ హైదరాబాదులో స్వామి వివేకానంద పాఠశాలలో ఈనెల 25, 26, 27 తేదీల్లో జరిగిన స్కూల్ గేమ్ ఫెడరేషన్ పోటీలలో గెలుపొంది రాష్ట్ర, జిల్లా స్థాయికి ఎంపికయ్యారని వారు తెలిపారు. ఎంపికైన వారిలో అండర్ -17 విభాగంలో కోకో లో ప్రథమ స్థానం, కబడ్డీలో ద్వితీయ స్థానం సాధించగా అండర్-14 కోకోలో ప్రథమ, ద్వితీయ స్థానాలు కైవాసం చేసుకున్నారని ఆయన తెలిపారు. డిస్క్ త్రోలో అండ్ మణికంఠ , మూడు కిలోమీటర్ల పరుగు పందెంలో ప్రవీణ్, యు గణేష్ లు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని వారు తెలిపారు. అథ్లెటిక్ పోటీలో జిల్లా స్థాయికి హేమంత్, హరీష్, రామకృష్ణ, శ్రీకాంత్ ,హరికృష్ణ, నవీన్, జయరాములు, ఎంపికయ్యారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల బృందంనీ ఆయన అభినందించారు మరింత ప్రతిభ చాటి జాతీయస్థాయికి ఎంపిక కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏటిపి టి. శ్వేత లక్ష్మి పిఈటి ఎం సతీష్ ,హేమంత్ ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



# ఉపాధ్యాయులు సమాజానికి మార్గ నిర్దేశకులు

### ఎమ్మెల్యే బిఎల్ఆర్


### కృష్ణకాంత్ ను ఘనంగా సన్మానించిన మాజీ ఎమ్మెల్యేలు రంగారెడ్డి, తిప్పన భాస్కర్ రావు, ఎఎంసి మాజీ చైర్మన్ చిట్టిబాబు



**మిర్యాలగూడ నవభూమి సెప్టెంబర్ 29:-** రాష్ట్ర ఉత్తమ అవార్డు గ్రహీత ఉపాధ్యాయుడు కుర్ర కృష్ణకాంత్ కి స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మాజీ శాసనసభ్యులు భాస్కరరావు, జూలకంటి రంగారెడ్డి, తిప్పన విజయసింహారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిట్టిబాబు నాయక్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజానికి మార్గ నిర్దేశకులు, ఒక ఉపాధ్యాయుడు చిత్తశుద్ధి క్రమశిక్షణ అంకితభావంతో విధులు నిర్వహిస్తే ఎంతోమంది విద్యార్థిని, విద్యార్థులకు ఉన్నత పౌరులుగా డాక్టర్లుగా ఇంజనీర్లుగా ఉన్నత అధికారులుగా తీర్చిదిద్దే అవకాశం కేవలం ఉపాధ్యాయులకు మాత్రమే ఉంటుంది. సమాజంలో ఉపాధ్యాయులకు ఉన్నత స్థానం ఇవ్వాల్సిన అవసరం అందరికీ ఉంది. ఉపాధ్యాయుడు లేనిదే విద్య లేదు అభివృద్ధి లేదు అన్ని వృత్తుల వారిగా తయారు చేసేవాడే ఉపాధ్యాయుడు అని స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్ కృష్ణకాంత్ సేవలను కొనియాడారు.కార్యక్రమంలో నూతనంగా మండల విద్యాధికారులుగా బాధ్యతలు తీసుకున్న మండల విద్యాధికారులకు జిల్లా ఉత్తమ అవార్డు పొందిన ఉపాధ్యాయులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. సభాధ్యక్షులు బనావత్ సైదులు నాయక్, ఎంఈఓలు మూడ్ తిరుపతి నాయక్, బాలాజీ నాయక్, బాలునాయక్, రవి నాయక్, లక్ష్మణ్ నాయక్, లావూరి వెంకన్న, వరలక్ష్మి, ధర్మానాయక్, వెంకట్రామ్ నాయక్, శ్రీనునాయక్, తవుర్య, సీతారాంనాయక్, స్కైలాబ్ నాయక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఎఐఎఫ్బి జాతీయ ప్రధాన కార్యదర్శిని సన్మానించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జి పరంగి

**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 29:-** ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కమిటీ ముగింపు సమావేశంలో జాతీయ ప్రధాన కార్యదర్శి. జి.దేవరాజన్ ను ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి. పరంగిరాము సన్మానించారు. రాష్ట్ర కమిటీ సమావేశంలో భవిష్యత్తులో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన పలు అంశాల పైన స్థానిక సమస్యల పైన మరియు పలు ఇతర అంశాల పైన సుదీర్ఘంగా చర్చించారన్నారు. పార్టీని భవిష్యత్తులో గ్రామీణ స్థాయిలోకి తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని స్థానిక ఎన్నికలలో పార్టీ తరపున పోటీ చేసే ఆశవాహులకు పార్టీ విశిష్టతను తెలిపి పూర్తిస్థాయిలో పార్టీలో పని చేసే విధంగా తయారు చేయాలన్నారు. సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. బండ సురేందర్ రెడ్డి, రాష్ట్ర చైర్మన్ జావేద్ లతీఫ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు. అంబటి జ్యోజిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కోమటిరెడ్డి తేజ్ దీప్ రెడ్డి, కృష్ణమూర్తి, కంట్రోల్ కమిషన్ చైర్మన్. కొండ దయానంద్, వివిధ జిల్లాల పార్టీ ప్రధాన కార్యదర్శులుల్ పాల్గొన్నారు.



# అమీర్ అలీ ఫౌండేషన్ బైక్ మెకానిక్ రాముకు బాసటగా నిలవడం అభినందనీయ

### రాష్ట్ర హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్



**మిర్యాలగూడ సెప్టెంబర్ 29:-** సమాజసేవకులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన బైక్ మెకానిక్ రాము కుటుంబానికి అమీర్ అలీ ఫౌండేషన్ బాసటగా నిలవడం స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు. ప్రమాదంలో గాయపడిన రాము కుటుంబానికి సాయం అందించాల్సిందిగా హమీద్ షేక్ వాట్సాప్ గ్రూప్స్ ద్వారా సభ్యులను అభ్యర్థించారు. ఆర్థిక సాయం అందించారు. అమీర్ అలీ ఫౌండేషన్ రాము కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకొచ్చి మిత్రులు తాజ్ బాబా, సందీప్ తో కలిసి అమీర్ అలీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అమీర్ అలీ రాము నివాసానికి చేరుకున్నారు. 25 కేజీల బియ్యం బస్తా, నెల రోజులకు సరిపడ నిత్యావసర సరుకులను పంపిణీ చేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. రాము త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ మానవతా ధృక్పథంతో సాయం అందించేందుకు ముందుకొచ్చిన అమీర్ అలీ ఫౌండేషన్ కు, ఆర్థిక సాయం అందించిన దాతలకు హమీద్ షేక్ కు కృతజ్ఞతలు తెలిపారు

# శాస్త్రీయ వైఖరులు కలిగివుండటం, వ్యక్తిగత ఆరోగ్య అవగాహన ప్రతిఒక్కరి కర్తవ్యం

### డాక్టర్ రాజు



**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 29:-**ప్రతి వ్యక్తి వ్యక్తిగత ఆరోగ్య అవగాహన, శాస్త్రీయ వైఖరులను కలిగి వుండాలని మిర్యాలగూడ పట్టణ ప్రముఖ డాక్టర్ జాడి రాజు అన్నారు. ఆదివారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మిర్యాలగూడ మీనా ఇంజనీరింగ్ కాలేజీలోని విద్యార్థినిలకు సాధారణ%శీ%గా వచ్చే రోగాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు కోలా శ్రీనివాస్, సీనియర్ నాయకులు పాదూరి రమణారెడ్డిలు మాట్లాడుతూ భూమిలో కరగని ప్లాస్టిక్ వినియోగించవద్దని, ప్లాస్టిక్ కలుషిత నీరు, ఆహారం వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాదులు సంక్రమించే అవకాశం పెంచుకోవడమే కాకుండా, ఇతరులకు అవగాహనా కల్పించాలని కోరారు. జన విజ్ఞాన వేదిక నల్లగొండ జిల్లా అధ్యక్షులు గుత్తికొండ సుదర్శన్రెడ్డి మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక సైన్స్ ప్రచార సంస్థ అని, నమ్మకాలకు, విశ్వాసాలకు వ్యతిరేకం కాదని, కేవలం మూఢనమ్మకాలకు వ్యతిరేకం, వాటి కారణాలు వివరించడం కోసం జన విజ్ఞాన వేదిక అనేక కార్యక్రమాలను చేపడుతుందని, విధార్థులకు శాస్త్రీయ అవగాహన కల్పించుటకు చెకుముఖి లాంటి పరీక్షలు ఉభయ రాష్ట్రలలో నిర్వహిస్తుందని, అదేవిధంగా సైన్స్ ప్రచారం కోసం వెలువడే ఏకైక సైన్స్ మాస పత్రిక చెకుముఖి మ్యాగజైన్ కు అందరూ చందా దారులుగా చేరాలని, జన విజ్ఞాన వేదికలో సభ్యులుగా చేరి సైన్స్ ప్రచారంలో భాగస్వాములు కావాలని కోరుతూ, కార్యక్రమానికి సహకరించిన యాజమాన్యంనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి విలియం మరియు 250 మంది విధార్థినిలు పాల్గొన్నారు

# రాష్ట్ర స్థాయి అక్షర ప్రతిభ పురస్కారం అందుకున్న డప్పు కళాకారుడు అమరవరపు సతీష్





**గరిడేపల్లి–నవభూమి** సూర్యాపేట జిల్లా కేంద్రం శ్రీ లక్ష్మి గార్డెన్స్ లో అక్షర ఫౌండేషన్ ఎన్జీవోస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం శ్రీ లక్ష్మి గార్డెన్స్ లో రాష్ట్ర స్థాయి అక్షర ప్రతిభ పురస్కార ప్రధానోత్సవం కార్యక్రమం నిర్వహించారు. గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన డప్పు కళాకారుడు అమరవరపు సతీష్ సాంస్కృతిక విభాగంలో ఉత్తమ డప్పు కళాకారుడిగా ప్రముఖ పారిశ్రామిక వేత్త మీలా వాస్ దేవ్, అక్షర ఫౌండేషన్ పౌండర్ %ు% చైర్మన్ యాస రామ్ కుమార్ రెడ్డి %ు% ఫౌండేషన్ యాజమాన్యం చేతులు మీదుగా రాష్ట్ర స్థాయి ప్రతిభ పురస్కారాన్ని అందుకున్నారు. డప్పు కళాకారుడు అమరవరపు సతీష్ అవార్డు పొందడం పట్ల కుటుంబ సభ్యులు, అందె మ్యూజిక్ అకాడమీ డైరెక్టర్ అందె భాస్కర్,జానపద కళాకారులూ సంఘం జిల్లా అధ్యక్షులు గుండ్ల ఆంజనేయులు, టియస్ యస్ జిల్లా అధ్యక్షులు వెన్నెల నాగరాజు, బండారు వీరు నాయుడు, ఉప్పల నాగార్జున, సతీష్ డప్పు కళా బృందం సభ్యులు, గ్రామస్తులు సతీష్ కీ అభినందనలు తెలిపారు.

# కరాటే ఆత్మరక్షణకు దీటైన శిక్షణ

## ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 29:–** కరాటే ఆత్మరక్షణకు దీటైన శిక్షణ అని జ్ స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి కరాటే పోటీలను ప్రారంభించి ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రతి కరాటే సుశిక్షితులు కావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, మిల్లర్ గుడిపాటి నవీన్, కాంగ్రెస్ నాయకులు టీ. అర్జున్, ఎంఈఓ బాలాజీ నాయక్, నిర్వాహకుడు బి.సైదులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.





# మృతుడి కుటుంబానికి ఏకేఎల్బి వీవర్స్ మర్చంట్ కమిటీ ఆర్థిక సహాయం



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి. సెప్టెంబర్ 29** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో ఆదివారం ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందిన చేనేత కార్మికుడు మారేపల్లి శేఖర్ కుటుంబానికి ఏ.కే.ఎల్. బి. వీవర్స్ మర్చంట్ కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు గుండు శ్రీరాములు వారి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వీరితోపాటు ఉపాధ్యక్షులు సంఘం నవీన్, ప్రధాన కార్యదర్శి నామాల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి కస్తూరి భాస్కర్, కోశాధికారి సూరపల్లి జగదీష్, సభ్యులు భోగ నటరాజ్, రుద్ర క్రాంతి తదితరులు ఉన్నారు.

# మహమ్మాయి యూత్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా అల్లి ఉదయ్ కిరణ్



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి. సెప్టెంబర్ 29** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో ఆదివారం మహమ్మాయి దేవాలయం ఆవరణలో మహమ్మాయి యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా భోగ భాను ప్రకాష్, అధ్యక్షులుగా అల్లి ఉదయ్ కిషోర్, ఉపాధ్యక్షులుగా బాలిని ధనంజయ, ప్రధాన కార్యదర్శిగా చిట్టిపోలు ఉపేందర్, కోశాధికారిగా మచ్చ శివకుమార్, కార్యవర్గ సభ్యులుగా బడుగు శ్రీకాంత్, కడువేరు వినయ్, కుర్రె సందీప్, సుంచు సాయిరాం, వల్లాల శివకుమార్, సభ్యులుగా పావని సాయి, బాలిన రాజు, పెండం బాలరాజు, మచ్చ చరణ్ సాయి, మచ్చ భరత్, గౌరవ సలహాదారులుగా మచ్చ నరేష్, దొంత నవీన్, వేముల లక్ష్మణ్, గుండేటి అనిల్, సీత చందు, బాలిన విగ్నేశ్వర, చిటికుల రమేష్, ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# మంత్రి ఉత్తం తండ్రి మృతికి ఎమ్మెల్యే బిఎల్ఆర్ సంతాపం

**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 29:–**పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి మరణించడంతో హైదరాబాద్ లోని వారి నివాసంలో వారి పార్థివ దేహానికి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ నివాళులర్పించి సంతాపం తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్.



# ఘనంగా పుండరీక భక్త సమాజం ప్రధమ వార్షికోత్సవం





**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి. సెప్టెంబర్ 29** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో ఆదివారం పుండరీక భక్త సమాజం ప్రధమ వార్షికోత్సవాన్ని వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టరేట్ పాండాల మహేష్, పద్మ బ్రాహ్మణ పురోహిత రాష్ట్ర అధ్యక్షుడు రుద్ర పాండురంగ శాస్త్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా నగరపురవీధుల గుండా పాండురంగ స్వామి ఊరేగింపు యాత్ర కార్యక్రమాన్ని పాల్గొన్నారు. అనంతరం డై హౌస్ లో ఏర్పాటు చేసిన సమావేశ కార్యక్రమంలో వారు ప్రసంగిస్తూ ఆధ్యాత్మికం, భక్తి భావన ద్వారానే హిందుత్వ వ్యాపిస్తుందని వారన్నారు. ధార్మిక సేవ ద్వారా భగవత్ ప్రాప్తి లభిస్తుందని వారు తెలియజేశారు,స్థాపించిన సంవత్సరంలోనే ధార్మిక సేవలో విశేషంగా పుండరీక సమాజం కొనసాగించడం గొప్ప విషయమని వారు అన్నారు. రానున్న రోజుల్లో ధార్మిక సేవలతో పాటు సేవా కార్యక్రమాలలో పాల్గొని హిందుత్వ ప్రచారంలో ముందుండాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుండరీక భక్త సమాజం అధ్యక్షులు చిట్టి మల్ల లక్ష్మీనారాయణ, కోఆర్డినేటర్ మిరియాల లక్ష్మి, ఉపాధ్యక్షులు బిట్ల చంద్రశేఖర్, సహాయ కార్యదర్శి గుండు బాలకృష్ణ, మహిళా ప్రతినిధులు ఆడపు ఎల్లమ్మ ఆడెపు జ్యోతి బొమ్మ కుసుమ చిక్క మహేష్ వట్టిపాముల ఉపేందర్ తదితరులు ఉన్నారు.

# ఖాళీ వున్న డిప్యూటీఇఓ, ఎంఈఓ పోస్టులు భర్తీ పదోన్నతుల చేయాలి

## బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ దశరథ్

**మిర్యాలగూడ నవభూమి సెప్టెంబర్ 29:–**ఉపాధ్యాయుల సర్దుపాటు కోసం విద్యాశాఖ తీసుకువచ్చిన అసంబద్ధ జీఓ 25ను రద్దు చేసి ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా అధికారులు జీవో సవరణ చేసి అమలు పరచాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మలోత్ దశరథనాయక్ కోరారు. ఆదివారం మిర్యాలగూడలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అనేక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య లేకపోవడంతో మూతపడ్డాయని, సిఎం సూచించిన మేరకు అన్ని మారుమూల గ్రామాల్లో పాఠశాలలు నడిచేందుకు పిల్లల సంఖ్యతో సంబంధం లేకుండా తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా విద్య శాఖలో ఖాళీగా ఉన్న 620 ఎంఈఓ పోస్టు, 48 డిప్యూటీ ఈవో పోస్టులు,1,300 డైట్, బిఈడి కళాశాల అధ్యాపక పోస్టు, 1,600 జూనియర్ కళాశాల లెక్చరర్ పోస్టులు పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని కోరారు. విద్యా కమిషన్ ఛైర్మన్ గా నియామకమైన ఆకునూరీ మురళీ విద్యాశాఖ బలోపేతం, ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్య పెంపుదలకు కృషి చేయాలని కోరారు. సమావేశంలో బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు రమేష్, శ్రీను, లాలు, నెహ్రూ, మక్ల పాల్గొన్నారు.